# ఆర్అండ్ఆర్ ప్యాకేజీ 20శాతం కూడా అందలేదు

**రాజమహేంద్రవరం-నవభూమి** పోలవరం నిర్వాసితులకు 20శాతం కూడా ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు చెల్లించలేదని పోల వరం నిర్వాసితుల కాంగ్రెస్ పార్టీ అధ్యాయన కమిటీ చైర్మన్ మార్టిన్ లూథర్ అన్నారు. రాజమహేంద్రవరంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయ న మాట్లాడారు. రాష్ట్రానికే జీవనాడిగా ఉన్న ప్రా జెక్టుకు జీవం పోయాల్సిన పాలకులు జీవాన్ని తీసేస్తున్నారన్నారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే 78వేల కుటుంబాల నిర్వాసితులు నష్టపోతారన్నారు. ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15కి తగ్గించడం వల్ల 194 టీఎంసీల నీ టి నిల్వ సామర్థ్యం నుంచి 114 టీ ఎంసీలకు పరిమితం చేసి ప్రాజెక్టు స్వరూపాన్ని పూర్తిగా మార్చేశార న్నారు. పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర జీవనాడిగా ఉండేలా కేంద్రం వేగంగా చర్యలు తీసుకునేలా రాష్ట్రంలోని ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ప్రాజెక్టును అతి త్వరలో తమ కమిటీ పరిశీలన చేస్తుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా 22లక్షల ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణకు, 8లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించే లక్ష్యం కలిగిన మహానేత వైఎస్ఆర్ ఆశయానికి తూట్లు పడుతున్నాయన్నారు. గతంలో చంద్రబాబు, జగన్ చేసిన పొరపాట్ల వల్ల ప్రాజెక్టు ఎగువ కాపర్ డ్యాం, దయాఫ్రంవాల్ కొట్టుకుపోయాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.30 వేల కోట్ల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సరిపోతుందన్నారు. త్వర లో ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి సమస్యలను పూర్తిగా వివరిస్తామన్నారు.




## ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి




**దెందులూరు ఏప్రిల్ 7 నవభూమి:**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ, పౌష్టికాహారం తీసుకుంటూ, తద్వారా ప్రజలందరూ మంచి జీవనం కొనసాగించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా? అరుణ జ్యోతి, ఎన్.సి.ఆర్.సి జిల్లా చైర్మన్ డా? ఎల్ఎన్ఎస్వీఎస్ మణికంఠ ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలోని భీమడోలు మండలం పూళ్ల గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి జీ.కిషోర్,పర్యవేక్షణ అధికారి శ్రీనివాసు, పబ్లిక్ హెల్త్ నర్స్ అనురాధ, ఆనంద్ ఎం ఎన్ ఎం లు కుమారి.లక్ష్మి, అరుణ దేవి, రామ లక్ష్మి, ప్రమీల, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ రాట్నాలమ్మ తల్లికి 200 కేజీల చింతపండు విరాళం అందజేత

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ రైతు సంఘం నేత పాలడుగు భాను ప్రకాష్ శ్రావణి దంపతులు**



**దెందులూరు ఏప్రిల్ 7 నవభూమి :**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలో వెలసిన శ్రీ రాట్నాలమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా పెదవేగి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన ప్రముఖులు రైతు సంఘం నాయకులు పాలడుగు భాను ప్రకాష్ శ్రీమతి శ్రావణి దంపతులు శ్రీ రాట్నాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాట్నాలమ్మ ఉత్సవాలు తిరునాళ్లు జరగనున్న నేపథ్యంలో అన్నదానానికి అమ్మవారి ఉత్సవాలకు 200 కేజీల చింతపండును శ్రీ రాట్నాలమ్మ ఆలయ కమిటీ కార్యనిర్వాహక అధికారి నల్లూరి సతీష్ కుమార్ కు అందజేశారు.

## గోపన్న పాలెంలో మదర్ థెరిసా వార్షికోత్సవం



**దెందులూరు. ఏప్రిల్ 7 నవభూమి :**సేవ.దయ.సహాయం చేయడంలో మన అందరం మదర్ థెరిస్సా ను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. మండలంలోని గోపన్న పాలెం గ్రామంలో మదర్ తెరిసా వార్షికోత్సవ సందర్భంగా దెందులూరు మండలం గోపన్న పాలెం పంచాయతీ మసీదు పాడు గ్రామానికి తన వంతు సహాయంగా అన్నదాన కార్యక్రమనికి 120 కేజీ ల చికెన్ విరాళంగా దెందులూరు మండలపార్టీ అధ్యక్షులు.గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు ) అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు.మాజీ ఉప సర్పంచ్ మారగాని సత్యనారాయణ.బొర్రా చందు.మారుమూడీ రాము.ఏనుగు కేబుల్ శీను.బజారు గణేష్.పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జిల్లా ఐటీడీపీ ఆధ్వర్యంలో రాజేష్‌కి నివాళి

**ఉప్పలగుప్తం (నవభూమి):** అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం ఐ టీడీపీ అధ్యక్షులు మధుర రాజేష్ ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది సోమవారం వారి కుటుంబ సభ్యులను అమలాపురం పార్లమెంట్ మరియు అమలాపురం నియోజకవర్గం ఐ టి డి పి సభ్యులు పలకరించి రాజేష్ ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ ఐ టీడీపీ అధ్యక్షులు బాలాజీ వేమ, రాష్ట్ర ఐ టీడీపీ కార్యదర్శి కాట్రూ శ్రీనుబాబు, అమలాపురం రూరల్ మండలం ఐ టీడీపీ అధ్యక్షులు పోతాభాత్తుల శివ, నియోజకవర్గం ఐ టీడీపీ మోసుగంటి రాజబాబు గ్రామ కమిటీ ఐ టీడీపీ అధ్యక్షులు టోట్టారాము ,డి విజయ్ కుమార్, బొర్రా రాజేష్, పండు సునీల్, కుంచె రాజేష్, చీకట్ల యేసు, మధుర ప్రతాప్, బాబు, పోలవరపు సందీప్ కుమార్, సంసాని సాయి సూర్య,రాయుడు వెంకటేష్ ,మాకే దాసు, నాగ బత్తుల కొండబాబు,తదితరులు పాల్గొన్నారు.



# ఫేక్ కాల్స్ , ఫ్రెండ్షిప్ రిక్వెస్ట్‌లతో తస్మాత్ జాగ్రత్త

**◆ తెలియని వారి నుంచే వచ్చే ఫ్రెండ్స్ రిక్వెస్ట్‌లతో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్న పోలీసులు సిబ్బంది**



**కాశినాయన ఏప్రిల్ 0 7 ( నవభూమి ) :**ఇప్పుడున్న నిత్య జీవితంలో మొబైల్ ఫోన్ నిత్యావసర అవసరం లాగా మారిపోయింది , పడుకొని లేచిన దగ్గర నుంచి మళ్లీ పడుకునే వరకు నిరంతరం ఫోన్ తోనే ఉంటాము. తిండి లేకపోయినా ఉండగలము గాని ఈ ఫోన్ లేకపోతే ప్రాణం పోయినట్టు ఉంటుంది. అందరికీ... అయితే ఇలా ప్రతి అవసరనికి సెల్ ఫోన్ ఎంతలా ఉపయోగపడుతుందో అంతే మొత్తంలో మన సమాచారం చోరీకి జరిగే అవకాశం ఉంది . కావున పోలీసులు చెప్పిన విధంగా జాగ్రత్తలు తీసుకుంటే మంచిది.అంతర్జాలం విస్తృతితో ఆన్లైన్ స్నేహాలు, ఫేస్ బుక్ , వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ లో యువత , విద్యార్థులు, అనే తేడా లేకుండా ప్రతి ఒకరు ఎక్కువ సమయం గడుపుతున్నారు. సామాజిక మాధ్యమ ఖాతాలకు అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్స్ రిక్వెస్ట్ ను, గడపడం అంగీకరిస్తున్నారు. ఈ పరిణామం నేరము మనస్తత్వం కలిగిన వ్యక్తులకు సైబర్ నేరగాళ్లకు , వరంగా మారుతుంది. రహస్యంగా ఉంటాయని ఉద్దేశంతో ఫోన్లోనే దాచుకున్న వ్యక్తిగత సమాచారం, ఫోటోలు వీడియోలు సామాజిక మాధ్యమాలను ప్రత్యక్ష మవుతున్నాయి. మొత్తంగా నట్టింట పరువు కాస్త నెట్టింట్లో అంగడి సరుకుగా మారుతుంది. ముఖ్యంగా మహిళలు సైబర్ నేరగాళ్ల నుండి నుండి ఆత్మహత్య దిశగా అడుగులు వేస్తుండగా మగాళ్లు మాత్రం జేబులు గుల్ల చేసుకుంటున్నారు.హాలో . . మేము బ్యాంకు నుండి మాట్లాడు తున్నము మీరు బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ కార్డు లింక్ చేశారా? అని అడుగుతారు. తరువాత మీ అకౌంట్ కి ఈ కే వై సీ చేయించుకోలేదు అని అంటారు. మీరు ఈ కే వై సీ చేయించుకోపోతే వెంటనే చేయించుకోండి మీ ఆధార్ కార్డు నంబర్ చెప్పండి అని ఫోన్ చేస్తారు. తర్వాత మీకు ఒకటి వస్తుంది ఆ ఓటుకి చెప్పండి అని అడిగితే మనం తెలియని వాళ్ళము వెంటనే ఓటిపి చెబుతారు. తరువాత ఒక్క నిమిషంలోనే అకౌంట్ నుంచి మీ డబ్బులు మాయమవుతాయి. ఇలా కొందరు సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు మరో అడుగు ముందుకువేశారు. మీ బ్యాంకు ఖాతాకు పొరపాటున డబ్బులు పంపించామని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తుంటారు, రూ 200 నుంచి రూ 500 వరకు పంపిస్తు ఉంటారు, వాడు చెప్పినట్లు చేస్తే మీ ఖాతాలో నుంచి సొమ్ము కాజేస్తారు. సైబర్ మోసాలపై అప్రమత్త ఉండాలని ఎవరికైనా అపరిచితుడు ఫోన్ చేస్తే , అప్రమతంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.: తెలియని వారు నుంచే వచ్చే ఫ్రెండ్స్ రిక్వెస్ట్ లపై జాగ్రత్తగా ఉండాలనుంటున్న పోలీసులు సిబ్బంది ఎవరి రిక్వెస్ట్ మెంట్లు వాళ్లకు ఉంటాయి . . ఫేస్ బుక్ లో తాము ఎలాంటి వ్యక్తులతో స్నేహం చేయాలనుకుంటున్నామో ,చాటింగ్ చేద్దామనుకుంటున్నామో , ఆ అమ్మాయిలకు అబ్బాయిలకు చాలా క్లారిటీ ఉంటుందని చెప్పవచ్చు . డియర్ గర్ల్స్... నీకునేను ఫ్రెండ్షిప్ రిక్వెస్ట్ పెట్టినంత మాత్రాన నిన్ను లవ్ చేస్తున్నట్లు కాదు నిన్ను లవ్ లో పడేయాలని కాదు . ఫ్రెండ్షిప్ డిలీట్ చేయడం నీ గొప్పతనం కాదు..!తన ఫ్రెండ్షిప్ రిక్వెస్ట్ ను యాక్సెప్ట్ చేయాలని అమ్మాయికి ఒక అబ్బాయి పెట్టిన మెసేజ్ ఇది.మెరిసే ప్రతి పువ్వు పరిమళాన్ని వెదజల్లదు, ఫేస్ బుక్ లో మెసేజ్ పెట్టిన వాళ్లంతా ఫ్రెండ్స్ కాలేరు. ! తను తిరస్కరించిన రిక్వెస్ట్ ను కొంచెం ఘాటుగా స్వీట్ గా అమ్మాయి చెప్పిన సమాధానం ఇది !అమ్మాయిలతో స్నేహం చేయడానికి మా అబ్బాయిలు కెరటాల్ల పడుతున్నారు. ఈగోలు చంపుకోని ఫ్రెండ్షిప్ కోసం పెడుతు స్నేహం కోసం అర్జిస్తున్నారు. కానీ ఇలాంటి అబ్బాయిలు ఎక్కువ మంది ఉండటం అమ్మాయిలకు ఇబ్బందిగా మారుతుంది. నేరగాళ్లు కొంత కాలం మర్యాదగానే చాటింగ్ చేస్తూ పరిచయం పెంచుకుంటారు. అవతలి వ్యక్తి కి తమ పై నమ్మకం పెరిందని నమకం చేసుకున్న తరువాతి అంకానికి తెర తీస్తున్నారు. మెల్లగా వ్యక్తి గత చిత్రాలు , విడియోలాంటి సమాచారము రాబట్టే కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఆ సమాచారం చేతికి చిక్కిన తరువాత బెదిరింపులకు తెర తీస్తున్నారు. అలాంటి బెదిరింపులకు లోంగి కొంత మంది మానసిక వేదనతో కొంగిపోతున్న బాధితులు చాలామంది ఉన్నారు.పేక్ పార్శిల్ , కాల్స్ తో అప్రమత్తంగా ఉండాలి :డ్రగ్స్ పార్సిల పేరుతో నకిలీ ఫోన్ కాల్స్ తో ప్రజలు అప్రమత్త ఉండాలని పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు హెచ్చరించారు. అలాంటి వారి పట్ల జాగ్రత్త ఉండాలంటూ జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ సోషల్ మీడియా వేదిక పోస్ట్ చేసిన పోస్ట్ ను సోషల్ మీడియా పోస్ట్ చేశారు. హాలో మేం ముంబై క్రైమ్ నుంచి మాట్లాడుతున్నాం మీ పేరుతో %టవసవఞ% పార్సిల్ బుక్ అయింది. అందులో నకిలీ పాస్ పోర్టులు , డ్రగ్స్ లు ఉన్నాయి. అంతేకాదు మీకు ఉగ్రవాద మాస్టర్ మైండ్ కలిగిన వ్యక్తులతో బ్యాంకులో జాయింట్ అకౌంట్లు ఉన్నాయి , మీరు తీవ్రమైన కేసులు ఇరుక్కున్నారు. అంటు నకిలీ పోలీసుల పేరుతో సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. పార్సెల్ లో డ్రగ్స్ తీవవాదులతో లాభదేవీలు చేశారంటూ భయభ్రాంతులకు గురిచేస్తూ లక్షల్లో అమాయక ప్రజలకు కుచ్చు టోపీ పెడుతున్నారు. ఏమాత్రం అనుమానం రాకుండా అచ్చం పోలీసులు లాగానే బిల్డప్ ఇస్తూ తమ ఐడి కార్డులను, ఎఫ్ఐఆర్ కాపులను పంపిస్తూ మోసాలకు తెగబడుతున్నారు. అజ్ఞాత వక్తులనుండి డ్రగ్స్ పార్సల్ పేరుతో ఫోన్ కాల్స్ కానీ ఐవిఆర్ కాల్స్ వస్తే వాటికి అసలె స్పందించవద్దన్నారు. వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దని డ్రగ్స్ కేసు అని ఉగ్రవాదులతో సంబంధాలను బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయవద్దని పోలీసులు సూచిస్తున్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులుసైబర్ మోసాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి , ఎవరికైనా అపరిచితులు ఫోన్ చేస్తే మీపై కేసు ఉందని డబ్బు పంపించాలని బెదిరించిన , బహుమతులు గెలుచుకున్నారని ఆశ చూపించిన, పార్సిల్ వచ్చాయని ఫోన్ చేసిన , స్పందించకూడదు. ఎవరైనా సైబర్ మోసాల బారిన పడితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే తగిన చర్యలు తీసుకుంటాం. వీటిపై ప్రజలకు చైతన్యం చేసేందుకు జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల ప్రకారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశే ముఖ్య లక్ష్యం

**◆ ప్రజలకు మెరుగైన సేవలందించాలి ◆ పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి**






**అనంతపురం ఏప్రిల్ 07 నవభూమి :**రాష్ట్రంలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తి మండలంఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే ఆ సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి విభాగం అయినా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర సంబంధిత సంస్థల ప్రాయోజకత్వంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. 1950 సంవత్సరము నుండి ప్రతి ఏడాది నేటి రోజున ప్రజలకు ఆరోగ్యం పట్ల చైతన్యవంతం చేసే దిశగా అనేక కార్యక్రమాలునిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంవత్సరం తల్లులు మరియు శిశువుల ఆరోగ్యమే ప్రధానమనే విషయాన్ని తెలియజేసే విధంగా ప్రాముఖ్యత కల్పించడం జరిగిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనకు గుర్తుగా అన్ని దేశాలలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మరి ముఖ్యంగా మాతృ మరణాలు శిశు మరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి గర్భిణీ స్త్రీని సక్రమంగా వైద్య పరీక్షలు అందించాలని గర్భిణీ స్త్రీలకు తల్లి మరియు బిడ్డకు సంబంధించిన ఆరోగ్యం పై అవగాహన అలాగే ప్రస్తుత ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ లక్షణాలు, ఆరోగ్య రక్షణలో భాగంగా వృద్ధులు,పసిపిల్లలు ఎండల తీవ్రత పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా ప్రజల ఆరోగ్యం పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలను ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సేవా తత్పరతను అలవర్చుకోవాలని అన్నారు. కోవిడ్ సమయంలో వైద్య సిబ్బంది చేసిన సేవలు ఎనలేనివని, ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. అనేక కష్టాలను ఎదుర్కొంటూ వృత్తినే దైవంగా భావించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మానవతా దృక్పథంతో కరోనా బారిన పడిన ఎంతోమంది రోగులకు వైద్య సేవలు అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్యం పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మారిన ఆహారపు అలవాట్లు, ఒత్తడితో రోగాల బారిన పడకుండా , బీపీ, షుగర్,గుండెపోటు బ్రెయిన్ స్ట్రోక్ క్యాన్సర్, క్షయ లాంటి జబ్బుల పై అవగాహన కల్పించి వ్యాధిగ్రస్తుల తో పాటు నవజాత శిశు మరణాలను తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

“ఆరోగ్యం లేని మనిషి జీవితం అంతా ఏమీ సాధించలేదని“మంచి ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని “ఆరోగ్యం పై నిర్లక్ష్యం పనికి రాదని మంచి ఆరోగ్యం తర్వాతే ఏదైనా అని “ తదితర నినాదాలతో ర్యాలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బయలుదేరి గణేష్ సర్కిల్ వరకు కొనసాగింది. ఆ తర్వాత మానవ హారంగా ఏర్పడి ఆరోగ్య పరిరక్షణపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఫైరోజాబేగం, డిసిహెచ్ఎస్ డా.తిపేంద్ర నాయక్, ఆర్ వి ఎస్ కే కోఆర్డినేటర్ డా. నివేదిత, మెడికల్ ఆఫీసర్ డా.జోష్న, డా. ముని చంద్రిక,సిడిపిఓ భారతి, జిల్లా టి. బి. అధికారి డా. తిప్పయ్య, హెల్త్ ఆఫీసర్ నగేష్, టౌన్ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, అంబులెన్స్ రమేష్, ఉమాపతి, సుధాకర్, పలువురు కూటమి నాయకులు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించండి



**బాపట్ల - నవభూమి :**14 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని దళిత ప్రజా సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళిని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఏఎన్‌పీఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.చార్వాక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చార్వాక మాట్లాడుతూ కలెక్టర్ మా విన్నపంపై సానుకూలంగా స్పందించి అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దళిత ప్రజా సంఘాల నాయకులు అధికారులతో సంప్రదించి వారి సలహాలు సూచనలు తీసుకుని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేలా చూడాలని జిల్లా సాంఘీక సంక్షేమ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు కొచ్చర్ల వినయ్‌రాజ్, సీనియర్ నాయకులు శ్యామ్,దాసి నాగేశ్వరరావు, మోసెస్, కంచర్ల వెంకటగిరి, మన్నం నతానియేలు, గుజ్జర్లపూడి పద్మ చైతన్య పాల్గొన్నారు.

## గోపన్న పాలెం మదర్ తెరిసా వార్షికోత్సవానికి పదివేలు విరాళం ఇచ్చిన మోతుకూరి



**దెందులూరు ఏప్రిల్ 7 నవభూమి :**దెందులూరు మండలం గోపన పాలెం గ్రామపంచాయతీ పరిధిలో మదర్ థెరిసా వార్షికోత్సవం సందర్భంగా దెందులూరు మండలం గోపన్న పాలెం పంచాయతీ మసీదు పాడు గ్రామానికి తన వంతు సహాయంగా అన్నదాన కార్యక్రమనికి 10,000 (పది వేల రూపాయలు)విరాళంగా ఇచ్చిన దెందులూరు నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు. దెందులూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ మోతుకురి నరసింహ శోభన్(నాని బాబు) అందజేశారు.

## హ్యాండ్స్ ఆన్ స్కిల్స్ పెంపొందించేందుకు పదో తరగతి పిల్లలకు ఇంటర్న్ షిప్

**జిసిడిఓఎంఏకే భీమరావు**



**ముమ్మిడివరం (నవభూమి)**ఎన్ఈ పి-2020 ప్రకారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ ముమ్మిడివరం మండలం అనాతవరం గవర్నమెంట్ హై స్కూల్ నందు ప్రవేశపెట్టిన వృత్తి విద్యా కోర్సులను అభ్యాసించిన పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నారు వృత్తి విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తు కెరీర్ లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు అని జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి ఎంఎ కె భీమారావు అన్నారు. ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో భాగంగా సమగ్ర శిక్ష స్టేట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు ఐఏఎస్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.ఎం.శ్రీ గవర్నమెంట్ హై స్కూల్ అనాతవరం విద్యార్థులఇంటర్నషిప్ ప్రోగ్రాం ను పర్యవేక్షించారు. పిల్లలతో మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ మరియు ఐటి కోర్సుల యొక్క ఉద్యోగ అవకాశాలను మరియు వృత్తివిద్య యొక్క అవసరతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం పి రమణి కుమారి గారు,జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్ అయినటువంటి కే రమేష్ మరియు ఒకేషనల్ ట్రైనర్స్ ఎం ప్రవీణ్, పి పురుషోత్తమ రావు పాల్గొన్నారు.

## పేపర్ ప్లేట్ మిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు , ఎమ్మెల్సీ రవీంద్ర బాబు



**అమలాపురం రూరల్ ( నవభూమి) :**అమలాపురం మండలం భట్నవిల్లి గ్రామంలో గౌరవ శాసన మండలి సభ్యులు శ్రీ డాక్టర్ పండుల రవీంద్ర బాబు గారు ఇచ్చిన లక్ష రూపాయల విరాళంతో కొన్న పేపర్ ప్లేట్ మిషన్ ను మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ తరపున శ్రీ పండుల రవీంద్రబాబు మరియు అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది.మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి పుణ్యమంతుల రజిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో పేపర్ ప్లేట్ మిషన్ ను లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా అందజేయడం కూడా జరిగింది.ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు ఆనందరావు గారు మాట్లాడుతూ మహిళలందరూ స్వయం ఉపాధి ద్వారా అందరూ ముందుకు వెళ్లాలని, ప్రతి మహిళ పొదుపును పాటిస్తూ సమాజంలో ఆదర్శంగా ఎదగాలని ఆకాంక్షించారు.మరో ముఖ్య అతిథి శ్రీ రవీంద్ర బాబు మాట్లాడుతూ మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ వారికి ఇచ్చిన మాట ప్రకారం పేపర్ ప్లేట్ మిషన్ కొనివ్వడం జరిగిందని దీనిని లబ్ధిదారులు చక్కగా ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న రజని మరియు సభ్యులను ఎమ్మెల్యే గారు , ఎమ్మెల్సీ అభినందించారు.ఈ కార్యక్రమంలో మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానిక సర్పంచ్ శ్రీమతి తిరుకోటి సుజాత, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మండలిక సుబ్రహ్మణ్యం శర్మ (దత్తుడు ) మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కోసిగి ఎక్సైజ్ ఎస్ఐగా నాగేంద్ర....

**కోసిగి ఏప్రిల్7 (నవభూమి)** కోసిగి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కు కొత్త ఎస్సైగా నాగేంద్ర బాధ్యతలు చేపట్టినట్లు కోసిగి సిఐ భార్గవ రెడ్డి తెలిపారు.నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎక్సైజ్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ నాగేంద్ర పదోన్నతి పై కోసిగి ఎక్సైజ్ ఎస్సైగా వచ్చి బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఇక్కడ హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న నాగరాజు సైతం ఎస్సైగా పదోన్నతి పొంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా బనగానపల్లె ఎక్సైజ్ స్టేషనకు బదిలీపై వెళ్లినట్లు భార్గవరెడ్డి తెలిపారు.



## ఇంకా ఎన్ని ఉన్నాయో?



**మంగళం-నవభూమి** :శేషాచల అటవీప్రాంతంలో ఎన్ని చిరుతల ఉన్నాయనే దానిపై అటవీశాఖ అధికారుల వద్ద ఇప్పటికీ ఖచ్చితమైన సమాచారం లేదు. ఏ ప్రాంతంలో ఎక్కువగా సంచరిస్తున్నాయనేదీ తేలడంలేదు. కానీ, చిరుతల సంఖ్య గణనీయంగా పెరిగిందనేది వాస్తవం. 40కిపైగా ఉండొచ్చన్న అంచనా తప్ప, స్పష్టమైన లెక్కలేదు. సాధారణంగా ప్రతి రెండేళ్లకోసారి చిరుతల గణన చేయాలి. అవి ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో కొంతమంది సిబ్బంది వాటి పాదముద్రలు, వెంట్రుకలు, మలం సేకరణతో పాటు ట్రాప్ కెమెరాల ద్వారా ఎన్ని చిరుతలు ఉన్నాయనే అంచనా వేస్తారు. ఈ క్రమంలో అటవీశాఖ అధికారులు శాంచరీ ఏరియాలోని తిరుమల, కరకంబాడి, మామండూరులో ఒక్కో బీట్‌లో పది చొప్పున 12 బీట్లలో 120 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అంటే రిజర్వు ఫారెస్టులో కాకుండా అటవీప్రాంతం వెలుపలా చిరుతలు తిరిగే ప్రాంతాలను గుర్తించి వీటిని అమర్చారు. ఒక్కో కెమెరా మధ్య దూరం 100 మీటర్లు. మార్చినెల 10న ఏర్పాటు చేసిన ఈ కెమెరాలను ఈనెల 20వ తేదీ వరకు నిఘాలో ఉంచుతారు. ఆ తర్వాత వీటిని తీసి పరిశీలిస్తారు. ట్రాప్ కెమెరాలకు చిక్కిన చిరుతల ఆనవాళ్ల ఆధారంగా అవి ఎన్ని ఉన్నాయనే దానిపై ఒక అంచనాకు వస్తారు. ఈ కెమెరాలను శాంచరి ఏరియాలో మాత్రమే ఏర్పాటు చేయడంతో పూర్తిస్థాయిలో చిరుతల సంఖ్య తేలే అవకాశం లేదు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు చిరుతల గణనగురించి ఒక ప్రణాళికతో ముందుకు వెళితే తప్ప వాటి సంఖ్య తెలిసే అవకాశం లేదు. అప్పుడప్పుడూ బోన్లుపెట్టి..అటవీప్రాంతం నుంచి చిరుతలు సమీప ప్రాంతాల్లో శునకాలపై దాడి చేసినప్పుడు, ప్రజలు భయాందోళనకు గురైనప్పుడు తాత్కాలిక ఉపశమనంకోసం బోన్లను ఏర్పాటు చేస్తున్నారు. పట్టుబడ్డ వాటిని సుదూర ప్రాంతంలో వదిలేస్తున్నారు.

## గ్రామీణ హెూమ్ ఫుడ్స్ ప్రారంభం

### రకరకాల నాణ్యమైన గ్రామీణ హెూమ్ ఫుడ్స్ తక్కువ ఆఫర్ ధరలలో




**దెందులూరు ఏప్రిల్ 7 నవభూమి** :మంచి క్వాలిటీతో నాణ్యత కలిగిన అతి తక్కువ ధరకే గ్రామీణ హెూమ్ ఫుడ్స్ మన ఏలూరులో అందు బాటులోకి వచ్చిందని గ్రామీణ హెూమ్ ఫుడ్స్ సంస్థ అధినేత బొల్లె రత్నకుమారి. రాము తెలిపారు. సోమవారం ఏలూరులోని శనివారపు పేట రోడ్డు ఎగ్జిబిషన్ గ్రౌండ్ దగ్గర మీనాక్షి హెూటల్ పక్కన నూతన అంగులతో గ్రామీణ హెూమ్ ఫుడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఏలూరు తో పాటు శివారు గ్రామాల ప్రజలందరూ అత్యంత నాణ్యత కలిగిన రకరకాల పిండి వంటలు సంప్రదాయబద్ధమైన నాణ్యత కలిగిన గ్రామీణ హెూమ్ ఫుడ్స్ ను అందుబాటులో సరసమైన తక్కువ ధరకు ఆఫర్స్ లో అందించడం జరుగుతుందని గ్రామీణ హెూమ్ ఫుడ్స్ అధినేతలు బొల్లె రత్నకుమారి రాములు తెలిపారు. ఎవరికైనా ఎలాంటి ఆర్డర్స్ ఉన్న 8008141384. 8008161284 కు ఫోన్ చేసి ఆర్డర్లు పొందవచ్చని గ్రామీణ హెూమ్ ఫుడ్స్ అధినేత బొల్లె రత్నకుమారి తెలిపారు.

## విధులకు సక్రమంగా హాజరుకాని ముగ్గురు సచివాలయం సిబ్బందికి మెమోలు జారీ చేయాలని ఎమ్మెల్యే ఆదేశం

### బాధ్యతాయుతంగా ప్రజలకు సేవ చేయండి

### సచివాలయాన్ని విజిట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం ఏప్రిల్ 07 నవభూమి** :పుట్టపర్తిలో ప్రభుత్వ గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలు దాటినా సచివాలయానికి తాళం వేసి వుండడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద కు ఫోన్ చేసి ఆ సచివాలయం వద్దకు రప్పించుకున్నారు. ప్రభుత్వ విధులకు హాజరుకాని ముగ్గురు గ్రామ సచివాలయం ఉద్యోగులకు చార్జీ మెమో ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ పని దినాల్లో సక్రమంగా విధులకు హాజరై ప్రజలకు నిశ్వార్థంగా నిజాయితీగా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని కోరారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను హాజరపట్టీలో పరిశీలించారు .విధులకు హాజరైన వారికి హాజరు వేశారు. విధులు హాజరు కాని వారికి ఛార్జ్ మెమో ఇవ్వాలని కమిషనర్ కు ఆదేశాలిస్తూ హాజరు పట్టిలో వారికి లీవ్ అని వ్రాశారు. భవిష్యత్తులో విధులకు సక్రమంగా హాజరుకాని ఉద్యోగులపై కఠినచర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తో పాటు కన్వీనర్ రామాంజనేయులు, ఉమాపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, అంబులెన్స్ రమేష్, గుట్లపల్లి గంగాద్రి, మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఏఈ స్వాతి, తదితర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు,

## శ్రీ కోదండరాముని సేవలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

### లక్ష్మీనగర్ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

### శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున భక్తులకు అన్నప్రసాదం

**అనంతపురం ఏప్రిల్ 07 నవభూమి** :అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోదండరాముని సేవలో గడిపారు. నగరంలోని లక్ష్మీ నగర్ లోగల శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు రెండవ రోజు కూడా ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలయంలోని శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులు స్వయంగా భోజనం వడ్డించారు. భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలపై శ్రీ కోదండ రాముని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీరామనవమి వేడుకలు గతంలో ఎప్పుడూ లేనివిధంగా నగరంలో ఘనంగా జరిగాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడి కోనంకి గంగారామ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, కార్పొరేటర్ జనబలం బాబా, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, కొండన్న, టిడిపి నాయకులు ఓంకా రెడ్డి, కృష్ణం రఘు, ఆలయ కమిటీ సభ్యులు బలరాం, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### పవన్ కల్యాణ్ సారూ..

## ఉపాధి హామీ బకాయిలు చెల్లించండి

◆ చేతులు జోడించి వినూత్న రీతిలో కూలీలు నిరసన



**మాడుగుల ఏప్రిల్ 7 నవభూమి** :మండలం లోని సింగన్న దొరపాలెం కె కోటపాడు గ్రామాలకు చెందిన ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశాల్లో చేతులు జోడించి పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను చెల్లించాలని చేతులు జోడించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వీరికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న సిఐటియు మండల కార్యదర్శి ఇర్లే నాయుడు బాబు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 54 కోట్లు ఉపాధి హామీ భకాయిలు తక్షణమేచెల్లించాలని డిమాండ్ చేసారు. 10 వారాలు నుండి బకాయిలు చెల్లింపులు చేయకపోతే కూలీలు గడ్డి తిని బ్రతకాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 1 నాటికి జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 54 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. సకాలంలో బకాయిలు చెల్లింపులు చేయని సంభందించిన శాఖ పై కూలీలు కేసులు పెట్టుకోనే అవకాశం చట్టంలో ఉందని , అటువంటప్పుడు కూలీలు ఎందుకు ప్రభుత్వం పై కేసులు పెట్ట కూడదో సమాదానం చేప్పాలని ప్రశ్నించారు? ఆ పరిస్తితి రాక ముందే తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ సంవత్సరం కొత్త పనులకు గాను 7 రూపాయలు పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోమంటు ప్రభుత్వ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మండుటెండలో పని చేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయిత స్థితిలో ప్రభుత్వ ఉందన్నారు. గతంలో తట్టా గునపాపం పార మంచి నీళ్ళు ట్రావిలింగ్ సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చే వారని అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచినట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఉపాధి హమి శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తి మంత్రి గా ఉండి కూలీలు కష్టాన్ని అర్థం చేసుకోకపోవడం విచార కరమన్నారు. ఉపాధి హామీ కి లక్ష కోట్లు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశల వారీగా 62 వేల కోట్లకు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు కూలీ ఎమూలకు సరిపోదన్నారు. 9 వారాలు నుండి బకాయిలు చెల్లించక పోవడం వలన కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మెటిరియల్ చార్జీలు వీపరీతంగా పెంచేసి కూలీలు పొట్ట గోడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉపాధి కూలీలు కష్టం పైనే రాష్ట్రం అబివృద్ధి ఉందన్నారు. కూలీలు పనులు చేస్తే కేంద్రం నుండి వచ్చే మెటిరియల్ చార్జిలతో సి సి రోడ్లు పంచాయతీ భవనాలు స్కూల్ ప్రహరీ గోడలు పసువుల సెడ్డులు వంటి అనేక అబివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో మొదటి స్థానంలో అనకాపల్లి జిల్లా ఉందని జిల్లా కలెక్టర్ గారే స్వయాన ప్రకటీంచారని మరి పనిచేసిన కూలీలకు కూడా బిల్లులు చెల్లింపులో మొదటి స్థానంలో ఉండాలి కదా అని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని బకాయిలు చెల్లింపులు చేయని ప్రభుత్వం పై ఎందుకు కేసులు పెట్టకూడదో సమాదానం చేప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పర్యటన సందర్భంగా వినూత్న రీతిలో కూలీలు నిర్సన చేసారు. ఈ కార్యక్రమంలో అదిక సంఖ్యలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి

## నిరసనగా శాంతి ర్యాలీ

◆ సీసీ ఫుటేజ్ పోస్టుమార్టం రిపోర్ట్ లు ఎందుకు బయట పెట్టడం లేదు ◆ పాస్టర్ మృతికి సమగ్ర విచారణ జరిపించాలి

◆ నిందితులకు అమ్ముడుపోయిన పలు న్యూస్ టీవీ ఛానెల్స్ ◆ కూటమి ప్రభుత్వానికి క్రైస్తవుల సమస్యలు పట్టవా






**పెద్దకడబూరు ఏప్రిల్ 7 (నవభూమి)**:పెద్దకడబూరు మండల కేంద్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా క్రైస్తవ సంఘాలు సోమవారం విద్యుత్ సబ్స్టేషన్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఫ్లకార్డుల ద్వారా నిరసన వ్యక్తం చేశారు. ఆయన మృతిపై అనుమానాలను ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సి ఎస్ ఐ సంఘ కాపరి యు ముత్తు మనోహర్ బాబు చిన్న పాస్టర్ అలాగే ఆర్ సి ఎం చర్చి ఫాదర్ సంజీవ్ కుమార్ పలువురు పాస్టర్లు మాట్లాడుతూ. క్రైస్తవ సమాజానికి మృతికి గల కారణాలపై వివరణ ఇవ్వాలని వారు కోరారు. అలాగే ఇప్పటివరకు అసలైన సిసి ఫుటేజ్ లు గాని పోస్టుమార్టం రిపోర్ట్ లు గానీ ఎందుకు బయట పెట్టడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ ఆక్సిడెంట్ లో చనిపోయాడని మద్యం కొన్నాడని తాగి డ్రైవింగ్ చేశాడని కట్టు కథలు అల్లుతున్నారె తప్ప ఒరిజినల్ ఫోటోలు ఆయనకు ఎక్కడ ప్రమాదం జరిగింది ఎక్కడ చనిపోయాడు అని మాత్రం బయట పెట్టడం లేదు దయచేసి కూటమి ప్రభుత్వానికి క్రైస్తవులు పట్ల ప్రేమ ఉంటే పాస్టర్ మృతికి కారణాలు ఏం జరిగిందో విచారణ జరిపించి క్రైస్తవులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల క్రైస్తవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ సీఎం పర్యటనను విజయవంతం చేయండి

◆ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే దౌర్జన్యాలు, దోపిడిలు, హత్యలు జరుగుతున్నాయి..

◆ నేడు ఉదయం 10 గంటలకు కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న వైయస్ జగన్



**అనంతపురం ఏప్రిల్ 07 నవభూమి** :నేను మీ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని...! తెలుగుదేశం పార్టీ అధికారలలోకి రాగానే రాప్తాడు నియోజకవర్గంలో దౌర్జన్యాలు, దోపిడిలు, హత్యలు జరుగుతున్నాయి. ఇలాంటి మారణకాండను ఆపుదామా?. అపుదామంటే నువ్వు నీ ఇంట్లోనుంచి బయటకు రా. ఎవరో ఏదో కాకమ్మ కథలు చెబుతుంటారు. కుట్రలతో సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని, కొన్ని మీడియా లు ఉపయోగించుకుని ఎవరో జగన్‌మోహన్‌రెడ్డి మీద, నామీ దుష్ప్రచారం చేస్తుంటాడు. కానీ ఇక్కడ బతకాల్సింది మీరు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడుకోవాల్సింది మీరు .అది నీబాధ్యత. ఆ బాధ్యతను నిలబెట్టుకోవడానికి రేపు మీరు రండి. మంగళ వారం 9 గంటలకు కుంటిమద్ది గ్రామానికి రండి .శాంతి స్థాపానికి జగనన్నతో జిల్లా ప్రజలంతా కలిసి కవాతు చేద్దాం. జిల్లా ఫ్యాక్షన్ రాజకీయాలు ఓర్చదు, దుర్మార్గాలను ఓర్చదు అనే సందేశం జిల్లా ప్రజలకు ఇద్దాం. మన జిల్లాను మనం కాపాడుకుందాం. మంగళ వారం వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఉదయం 9 గంటలకు రామగిరి మండలం కుంటిమద్ది సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాపిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకుంటారు. ఇటీవల హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం మీడియాతో మాట్లాడతారు. తిరిగి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని బెంగళూరు బయలుదేరి వెళతారు%ౌ%రాప్తాడు నియోజకవర్గ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, అనంతపురం జిల్లాలో ఫ్యాక్షన్ భూతాన్నితరిమికొట్టాలనుకునే విజ్ఞులు, మన భవిష్యత్తు బాగుండాలని కోరుకునే యువతకు పిలుపునిస్తున్నా...కుట్ర రాజకీయాలు, హత్యా రాజకీయాలు కలగలిసి ప్రభుత్వ మద్దతుతో ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నీకూ ఉంది. నాకూ ఉంది. మన పక్కిటివారికి ఉంది. ఎదురింటివారికీ ఉంది..ఇది రాజకీయ సభ కాదు. చీమకు కూడా హాని తలపెట్టని పేద రైతు కురుబ లింగమయ్యను హత్య చేస్తే ఆ కుటుంబానికి అండగా నిలబడడానికి, ఈ జిల్లాలో మరొక రాజకీయ హత్య జరగకూడదనే సందేశం ఇవ్వడానికి జగనన్న వస్తున్నాడు..మనందరం అభివృద్ధిని కాంక్షిస్తున్నాం. జగనన్న సంక్షేమాన్ని చూశాం. జగనన్న హయాంలో శాంతికుసుమాలు ఎలా వికసించాయో చూశాం. ఒక గొడవకాని, ఒక హత్యకాని జగరకుండా ఐదేళ్లు పరిపాలన ఎలా సాగిందో అందరూ చూశాం..నేను ఒకటే చెబుతున్నా...మీరు నడుచుకుంటూ వస్తారో... సైకిల్‌లో వస్తారో, బైకులో వస్తారో, ట్రాక్టర్‌లో వస్తారో, ఆటోలో వస్తారో మీ ఇష్టం. రోడ్డమీద వస్తారో, పొలాల గట్లు మీద వస్తారో, చేన్లపై వస్తారో అది మీ ఇష్టం. కానీ మీరు రావాలి. మీరు వస్తేనే జిల్లాలో ఫ్యాక్షన్ భూతాన్నిత ిరిమికొట్టగలమనేది గుర్తు పెట్టుకోండి. వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.

## చర్మకారుల సంఘం నూతన అధ్యక్షులుగా మున్నెల్లి , గుర్రయ్య



**కాశినాయన ఏప్రిల్ 0 7 ( నవభూమి )** : బద్వేల్ పట్టణంలో కమలమ్మ నగర్ లో సోమవారం ఉండే చర్మకారుల సంఘం నూతన కమిటీని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రితిష్ రెడ్డి ఆదేశాల మేరకు చర్మకారుల సంఘానికి నూతన అధ్యక్షులుగా మున్నెల్లి. గురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మున్నెల్లి గురయ్య మాట్లాడుతూ మా తండ్రి కేశవయ్య సంఘ అధ్యక్షులుగా ఉండి 20 సంవత్సరముల నుండి ఎన్నో అవమానాలు నోచుకుని ఎంతో కష్టపడి చర్మకారుల సొసైటీని నిలబెట్టిన ఘనత కేశవయ్యది. అలాగే సంఘ సభ్యులుఅందరరు మాట్లాడుతూ అలాంటి కేశవయ్య చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అని సంఘం సభ్యులు పేర్కొన్నారు. అలాగే 20 సంవత్సరముల నుండి చర్మకారుల సంఘానికి సంఘ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశాడని అన్నారు. ఆయన మరణించిన తర్వాత నాపై నమ్మకంతో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితిష్ రెడ్డి సంఘ సభ్యులు. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కూడా కృతజ్ఞత తెలుపుతున్నాను అన్నారు. అదేవిధంగా రితిష్ రెడ్డి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి బాటలో నడుపుతానని. సంఘంలో ఏ సమస్య ఉన్న కూడా నాకు తెలిపినట్లుఅవుతే సమస్యను రితీష్ రెడ్డి అన్న దగ్గరకి తీసుకొని వెళ్లి రితీష్ రెడ్డి సహకారంతో న్యాయం చేసే విధంగా చూస్తానని ఆయన అన్నారు . అనంతరము టిడిపి కార్యాలయానికి వెళ్లి రితిష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్మకారుల సంఘం కార్యదర్శి పి, తిరుపాలు. కోశాధికారి , నరసింహులు. సంఘ సభ్యులు. గంగిపోగు నరసింహులు. కోడూరు యేసు రత్నం. ఎర్రబల్లి ప్రసాదు. జాల రాజన్న చర్మకారుల సంఘం సభ్యులు.

## ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ రావు

### దంపతులను పరామర్శించిన ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి



**దెందులూరు ఏప్రిల్ 7 నవభూమి** :ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బీసీ నాయకులు శ్రీ ఘంటా ప్రసాద్ రావు మరియు వారి సతీమణి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ను పరామర్శించిన ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సి శ్రీ బొర్రా గోపి మూర్తి . ఆయనతోపాటు పలువురు జిల్లా పరిషత్ చైర్మన్ దంపతులను పరామర్శించారు.

## ఉప సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన జవ్వాది వరహాలు



**మాడుగుల ఏప్రిల్ 7 నవభూమి** :మాడుగుల : మాడుగుల ఉప ఎన్నికల లో ఏకగ్రీవంగా ఎన్నికైన జవ్వాది వరహాలు సోమవారం పంచాయితీ కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం సర్పంచ్ ఎడ్ల కళావతి ఆధ్వర్యం లో ఎంపీపీ వెంకట రాజారాం , జడ్పీటీసీ కిముడు రమణమ్మ ఉప సర్పంచ్ ను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి కె.మూర్తి బాబు , ఎంపీటీసీ లు , వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**పెద్దకడబూరు ఏప్రిల్ 7 (నవభూమి)** :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలోని ముగ్గురు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సోమవారం నాగరాజు,సతీష్,రఘు సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పలు రకాల రెవెన్యూ బ్యాంక్ పలు రకాల పనులపై వచ్చే ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. దీనిని మండల ప్రజలు మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేవుడి దీవెనలతో ఐదేళ్లుగా వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేసి నడుపుతున్నామన్నారు. చలివేంద్రం వద్ద తాగునీరు వృథా చేయొద్దన్నారు.

## 11న హాజీమలంగ్ బాబా షరీఫ్ ఉరుసు

### 10వ తేదీన గంధం,11న ఉరుసు,12న జియారత్



**పెద్దకడబూరు ఏప్రిల్ 7 (నవ భూమి)** :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక పెద్ద కాలువ అనగా ఎల్ఎల్సీ కాలువ సమీపంలో వెలసిన శ్రీ హాజీమలంగ్ బాబా షరీఫ్ ఉరుసు మహెూత్సవం ఈ నెల 11న జరుగనున్నట్లు ధర్మకర్తలు బాబు,నరసింహులు,రాముడు సోమవారం తెలిపారు. గ్రామ శివారుల్లోని ఎల్లెల్సీ కాలువ సమీపంలో ఆదోని ప్రధాన రహదారి పక్కన వెలసిన ఫకీర్ సాబ్ హాజీమలంగ్ బాబా షరీఫ్ ఉరుసు మహెూత్సవంలో భాగంగా ఈ నెల 10న గంధం,11న ఉరుసు,12న జియారత్ జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి హాజీ మల్లాంగ్ బాబా యొక్క ఆశీర్వాదములు పొందాలని దర్గా కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## దెందులూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ దురుసుగా ప్రవర్తిస్తున్నారు అంటూ ఖాతాదారులు నిరసన

**దెందులూరు ఏప్రిల్ 7 నవభూమి** :దెందులూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఖాతాదారులతో గౌరవం లేకుండా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ చాలా అసభ్యకరంగా మాట్లాడుతూ ఖాతాదారులను దూషిస్తూ మరియు అమర్యాదగా మాట్లాడడమే కాకుండా లోన్లు మంజూరు విషయంలో చాలా రోజులపాటు జాప్యం చేస్తూ బ్యాంక్ ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేస్తుందనీ ఆరోపిస్తూ దెందులూరు గ్రామస్తులు ఇండియన్ బ్యాంకు ఖాతాదారులు బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ ఖాతాదారులతో చాలా హుందాగా గౌరవంగా నడుచుకోవాలని వివిధ బ్యాంకు పని మీద వచ్చే ఖాతాదారులను రోజులకొద్దీ బ్యాంకులు చుట్టూ తిప్పకుండా సమయానికే చక్కగా నిబంధన ప్రకారం పని చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేశారు.



# రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు తీవ్ర గాయాలు



**శ్రీకాళహస్తి-నవభూమి** అమెరికా వెళ్లేందుకు ఇంటి నుంచి పయనమై మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఐదుగురు గాయపడిన ఘటన శ్రీకాళహస్తి శివారు వీఎంపల్లె వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగింది. శ్రీకాళహస్తి టూటౌన్ సీఐ వెంకటేష్ తెలిపిన ప్రకారం.. శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెంకు చెందిన మధుసూదన్‌రెడ్డి(42) అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. సోమవారం ఉదయం చెన్నై విమానాశ్రయం నుంచి అమెరికా వెళ్లాలి. తన సోదరి కుటుంబాన్ని కలిసి సోమవారం విమానం ఎక్కేందుకని ఆదివారం నెల్లూరుకు కారులో బయలుదేరారు. ఇక, ఒంగోలుకు చెందిన కార్పెంటర్ ప్రభుదాస్ అల్లుడు గిరీషకుమార్ ఇటీవల సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. దీంతో శ్రీవారి దర్శనార్థం వీరు కుటుంబంతో కలిసి కారులో కారులో బయలుదేరారు. ఆదివారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి సమీపం వీఎంపల్లె వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో అమ్మపాళెం నుంచి నెల్లూరుకు వెళుతున్న మధుసూదన్‌రెడ్డి కారు టైరు పంక్చరవడంతో జాతీయ రహదారి డివైడర్‌ను దాటి అవతలివైపునకు దూసుకొచ్చి.. తిరుపతి వైపు వెళ్తున్న ప్రభుదాస్ కారును ?ఢీకొట్టింది.రెండు కార్లలోని క్షతగాత్రులను స్థానికులు శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మధుసూదన్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు కరకంబాడి వద్ద ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మరో కారులోని ప్రభుదాస్, అతడి కుమారుడు స్వామి, భార్య హర్షిత, అల్లుడు గిరీషకుమార్, మరో బాలుడు సాయిరాఘవ శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గిరీషకుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీలక్ష్మీ శ్రీనివాస హొటల్‌ని ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి








**నెల్లూరు,ఏప్రిల్ 7,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని వేదాయపాలెం మెయిన్ రోడ్డులో హెచ్.పీ గ్యాస్ గోడౌన్ ప్రక్కన నూతన శ్రీ లక్ష్మీ శ్రీనివాస హొటల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని.. స్థానిక కార్పొరేటర్ బూడిద పురుషోత్తం,తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచల్ నాయుడు,హజరత్ నాయుడు,మహేష్ నరసింహులు,శ్రీ లక్ష్మీ శ్రీనివాస హొటల్ అధినేతలు శ్రీను, వెంకటేశ్వర్లు,బంధుమిత్రులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి.. అట్టహాసంగా శ్రీ లక్ష్మీ శ్రీనివాస హొటల్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ హొటల్ అధినేత మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహ హొటల్ ప్రారంభానికి విచ్చేసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వంటకాలలో తనకు ఎంతో అనుభవం ఉందని.. కస్టమర్లు రుచులు నచ్చే విధంగా వెజ్,నాన్ వెజ్ అని కూడా అందుబాటులో ఉన్నాయని.. ప్రజలందరూ సందర్శించి ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెంచల్ కుమార్,సురేష్,జీవా, శివకుమార్, హరి,తదితరులు పాల్గొన్నారు.

## ఉచితాలు కాదు ముఖ్యం , శాశ్వత జీవనోపాధి ముఖ్యం



**మాడుగుల ఏప్రిల్ 7 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగులలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. డీఆర్డీఏ , సీడప్ , దీన్ దయాళ్ ఉపాధ్యాయ కౌసల్య యోజన ఆధ్వర్యం లో ఈ జాబ్ మేళా నిర్వహించారు.ఈ జాబ్ మేళా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశాశ్వతమైన ఉచితాలు అందించడం కాకుండా పేద వర్గాలకు శాశ్వత ఉపసమనాలు కల్పించే కార్యక్రమాలు చేస్తేనే జీవనోపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. అలా చేస్తేనే వారందరికీ సమాజం లో మంచి గౌరవం దక్కుతుందని చెప్పారు.అందుకే ఉచిటాలు కాదు శాశ్వత జీవనోపాధి ముఖ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ వెంకట రాజారాం , మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయినవిల్లి జనసేనలో భగ్గుమన్న విభేదాలు

### దాడిలో ఒకరి తలకు గాయం



**అమలాపురం ఏప్రిల్ 7( నవ భూమి (ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా. పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం లోని అయినవిల్లి మండలంలో జనసేన పార్టీ లో తలెత్తిన విభేధాలు దాడులకు దారితీసాయి. దాడుల లో జనసేన నాయకుడు తోలేటి ఉమ తీవ్రంగా గాయపడి అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి రాజేష్ అర్ధరాత్రి ఉమ ఇంటిపైదాడిచేసి తలపై తీవ్రంగా కొట్టారుఆదివారం అయినవిల్లి లో పార్టీ సమావేశం లో వీరిద్దరి మధ్య జరిగిన వాగ్వాదం దాడికి కారణమంటున్నారు. ఈ సంఘటన కు సంబంధించి రాజేష్ ను పోలీసులుఅదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకున్నారు. రెండు వర్గా లపై కేసు నమోద చేసారు. గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ ఆసుపత్రిలో ఉమను అతనిభార్యను సోమవారం పరామర్శించారు . జనసేన నాయకులు కార్యకర్తలు ఆయన ను చుట్టిముట్టారు. ఇరువురి మధ్య జరిగిన సంఘటన పై అధిష్టానం దృష్టి కి తీసుకు వెళ్లి విచారణ చేపట్టి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .

## కోసిగిలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**కోసిగి ఏప్రిల్7 (నవభూమి) :**మండల కేంద్రమైన కోసిగి నందు సోమవారం నాడు ప్రపంచ ఆరోగ్య దినం ఘనంగా జరుపుకోవడం జరిగింది. కోసిగి వైద్యాధికారి మనోజ్ కుమార్ ఆదేశానుసారంగా ఆశా కార్యకర్తలు ,ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు అందరూ కలసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. డాక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ప్రారంభం- ఆశాజనక భవిష్యత్తుఅని .ఆరోగ్యమే- మహాభాగ్యం అని,.మంచి ఆహారం తీసుకోని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియ జేయడం జరిగింది.. హెల్త్ ఈజ్ వెల్త్ అని నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారులు మనోజ్ కుమార్ , సామాజిక ఆరోగ్య అధికారిని ఈశ్వరమ్మ మీ కోటేశ్వరమ్మ పబ్లిక్ హెల్త్ నర్స్ , ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసులు, ఎల్లప్ప , రాముడు జయమ్మ సూపర్వైజర్లు, ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి





**అనంతపురం, ఏప్రిల్ 7 : నవభూమి :**అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 392 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో 89% అర్జీలు పరిష్కరించామన్నారు, రాబోవు రోజులలో స్వయంగా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ గ, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్స్, రీ పిటిషన్ గా ఉన్న వాళ్ల ఇంటికి లేదా పొలానికి వెళ్లి పరిశీలించి దానిని పరిష్కరిస్తామన్నారు. మరియు రాండంగా పిటిషనర్ల ఫోన్ నెంబర్ తీసుకుని వాళ్లకు ఫోన్ చేసి ఎలా జరిగిందని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతీ సెక్రటరీలు, వార్డు అసిస్టెంట్లు పి జి ఆర్ ఎస్ పై ఫీడ్బ్యాక్ కూడా తీసుకుంటున్నారు. ఇది కంటిన్యూ ప్రాసెస్ అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఐసిడిఎస్ పిడి నాగమణి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి,ఎల్డిఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓరామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డీసీఓ అరుణకుమారి, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, ఫిష్ రీస్ డిడి శ్రీనివాస్ నాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### తల్లి చెల్లికి న్యాయం చేయనివాడు...

# కార్యకర్తలకు ఏం న్యాయం చేస్తాడు

◆ వైసీపీ అధినేత జగన్ రెడ్డిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్ ◆ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంత పురం ఏప్రిల్ 07 నవభూమి :** తల్లికి చెల్లికి న్యాయం చేయనివాడు.. కార్యకర్తలకు ఏం న్యాయం చేస్తాడని వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డిని ఉద్దేశించి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 18 మందికి 20 లక్షల వరకు ఈ సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత పది నెలల కాలంలో అర్బన్ నియోజకవర్గానికి కోటి రూపాయల వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు అందిన సాయంలో 50శాతం వరకు మైనార్టీలు ఉన్నారన్నారు. పేదలకు నేరుగా సాయమందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించకుండా బిల్లులు చేసుకుని సొమ్ము చేసుకున్నారని విమర్శలు చేశారు. ప్రస్తుతం పదివేల పైగా ఇల్లు నిర్మిస్తున్నామని.. త్వరలోనే అవి లబ్ధిదారులకు అందుతాయన్నారు. టిడ్కో ఇళ్లు 2019 వరకు ఎంతవరకు పనులు జరిగాయో నేటికీ అదే పరిస్థితి ఉందన్నారు. రంగులు వేసి డబ్బులు కాజేసారన్నారు. ప్రస్తుతం టిడ్కో ఇళ్లు కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా తెలుగుదేశం ప్రభుత్వం నుంచి సాయం అందిస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు..జగన్ పర్యటనపై విరుచకపడ్డ ఎమ్మెల్యే దగ్గుపాటి పాపిరెడ్డి పల్లిలో క్షణికావేశంలో జరిగిన సంఘటనను.. రాజకీయ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ అధ్యక్షుడు జగన్ పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఆ కుటుంబాన్ని పరామర్శించే ముందు జగన్ రెడ్డి ముందు తన తల్లికి చెల్లికి న్యాయం చేయాలని సూచించారు. మీ బాబాయిని హత్య చేయించి ఆత్మహత్యగా చిత్రీకరించారని..మీ చెల్లెలు న్యాయం కోసం పోరాడుతోందని.. ముందు ఆమెకి న్యాయం చేయాలని సూచించారు. మిమ్మల్ని అడ్డుకోవాలంటే మాకు పెద్ద పని కాదని.. ఈ మాట ఎమ్మెల్యే పరిటాల సునీత ఇప్పటికే చెప్పారన్నారు. కానీ ఆ సంస్కృతి మాది కాదన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా వచ్చి లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించుకోవాలన్నారు. గతంలో తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డి అనే వైసిపి కార్యకర్తను రైల్వే పట్టాలపై వేసి చంపారని...మరి ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హయాంలో అనేక మందిని హత్య చేశారని... వారిని ఎందుకు పరామర్శించలేదో కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. హత్య రాజకీయాలు చేయడం మొదటి నుంచి జగన్ రెడ్డి అలవాటని దగ్గుపాటి ఫైరయ్యారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీడీపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటీ రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైపుద్దీన్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కుచి హరి, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి తలవాయి వెంకటనారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి మోహన్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు డాక్టర్ హరి, శ్రీనివాస్ గౌడ్, హేమంత్, వేలూరి మారుతి నాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి






**బాపట్ల - నవభూమి :** బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ప్రజలకు సూచించారు.సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నుండి పాత ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలు, చీరాల మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆరోగ్య శాఖ " ఆరోగ్య కరమైన ప్రారంభం - ఆశాజనక భవిష్యత్తు " అనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు. జన్మనిస్తూ ఏ తల్లి చనిపోకూడదని, అదేవిధంగా జన్మిస్తూ ఏ శిశువు మరణించకూడదని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. బాల్య వివాహాలను నిషేధించాలని, పూర్తిగా అరికట్టాలని అన్నారు. సరైన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. సరియైన వయసు రాకమునుపే వివాహాలు చేసినచో తల్లికి ప్రసవ సమయంలో ఇబ్బందులు, తల్లికి గాని, బిడ్డకు గాని ఆరోగ్యపరమైన,ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయని అన్నారు. అమ్మాయికి 21 సంవత్సరాలు, అబ్బాయికి 23 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు. సామాజిక కార్యకర్తలు, అంగన్ వాడి, వైద్య శాఖ సిబ్బంది ఎక్కడైనా బాల్య వివాహాలను గమనించిన యెడల జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. జిల్లా యంత్రాంగం సరియైన చర్యలు తీసుకుని వాటిని ఆపడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. గర్భం దాల్చిన వారికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలను క్రమం తప్పకుండా ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. రక్తహీనత ఉన్నప్పుడు ప్రభుత్వం అందించే మందులను వాడుకొని ఆరోగ్యకరంగా ఉంటూ ఆరోగ్యమైన బిడ్డలకు జన్మనిచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా శిశువు జన్మించిన తర్వాత వారికి క్రమం తప్పకుండా మందులను, వ్యాక్సిన్లను సకాలంలో వేయించాలన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాత కాలంలో లాగా ఇంటివద్ద ప్రసవాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లికి, పిల్లలకు ఎటువంటి ప్రాణ సంకటం రాకుండా ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం వైద్యశాఖ ఈ విషయానికి పునరంకితం అయిందని, ఈ విషయమై ప్రజలు పూర్తి అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ శలగల రాజశేఖర్ బాబు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, తహసిల్దార్ షేక్ సలీమా బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఓఎన్‌జిసి డ్రిల్లింగ్ ఆపరేషన్ కారణంగా పాడవుతున్న వ్యవసాయం..డ్రిల్లింగ్ ఆపండంటూ కలెక్టరుకు వినతిపత్రం



**అమలాపురం. ఏప్రిల్ 7(.నవభూమి ప్రతినిధి )**అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చమురు మరియు గ్యాస్ సంస్థల డ్రిల్లింగ్ ఆపరేషన్స్ కారణంగా పర్యావరణం పాడయి పోయి వ్యవసాయం నాశనం అవుతుందని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు అన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆయన . కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. గత 30 సంవత్సరాలుగా పర్యావరణ రక్షణ కోసం పోరాటం చేస్తున్నామన్నారు కోనసీమలో గ్యాస్ అన్వేషణ 1980 నుంచి ప్రారంభమైందని 2001 ఆఫ్ సోర్స్ లో 7645 చదరపు కిలోమీటర్లు గోదావరి మరియు కృష్ణ డెల్టాలో మొత్తం పర్యావరణం కాలుష్యం అయిందని దీన్ని నిరోధించాలని ఎమ్మెల్సీ కోరారు. చమురు ఉత్పత్తి వల్ల డొమెస్టిక్ వాల్యూస్ ద్వారా లూథ్ తక్కువ ఉన్న డెల్టాల్లో భూగర్భ జలాలు ఉప్పునీరుగా మారి మంచినీరు కలుషితం అవుతుందన్నారు దీని వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.. పర్యావరణం కాపాడటం కోసం మొక్కలను పెంచి వాటి రక్షణకు గ్రిల్ ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఆయనతో రామకృష్ణ,కె బాబి రామకృష్ణ .గాబ్రియల్ పాల్గొన్నారు...

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయించాలి

### తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన పాస్టర్లు సంఘ పెద్దలు



**పెద్దకడబూరు ఏప్రిల్ 7 (నవభూమి) :**పెద్దకడబూరు మండల కేంద్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో సోమవారం పాస్టర్లు మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి సోమవారం వినతిపత్రం అందజేశారు.పాస్టర్లు రెవరెండ్ చిన్నబాబు, ముత్తు మనోహర్ బాబు,ఫాదర్ సంజీవ్ మాట్లాడుతూ...రాజమండ్రి పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తమకు పలు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.తక్షణమే పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు సంఘ పెద్దలు గ్రామ సంఘ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ యువ నాయకుడికి ఘన నివాళి



**కోసిగి ఏప్రిల్7 (నవభూమి) :**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోసిగి మండలం కోల్మ న్ పేట గ్రామానికి చెందిన టీడీపీ యువనాయకులు ప్రహల్లాద కు ప్రముఖ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన భౌతిక కాయనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఇందులో జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కరెడ్డి మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి తోపాటు కౌతాళం,ఆదోని కోసిగి,పెద్దకడబుర్, మండలాల టీడీపీ నాయకులు గుడిసె కృష్ణమ్మ చూడి ఉలిగయ్య,ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి,బసలదొడ్డి ఈ రన్న,తోవి రామకృష్ణ,చింతలగేని నర్సారెడ్డి, వక్రాని వెంకటేశులు, నాడిగేని అయ్యన్న, తాయన్న తిక్కరెడ్డి వర్గీయులు భరద్వాజ శెట్టి, రవితేజ శెట్టి, అమర్నా త రెడ్డి, మహాదేవా, వీరారెడ్డి, నరసిములు రాజు, సాలమోన్ తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.ఆదివారం నాడు ప్రహ్లాద తన తల్లి మంగమ్మను కర్నూలు ఆసుపత్రి నుండి అదోనికి జీపులో తీసుకు వస్తూ కోటేకల్ స్టేజి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే,విషయం తెలుసుకున్న వారు కోల్మ న్ పేట గ్రామం చేరుకొని నివాళులు అర్పించారు అనంతరం తిక్కరెడ్డి,రాఘవేంద్ర రెడ్డిలు వేరువేరుగా మాట్లాడుతూ చిన్న వయస్సులో మంచి నాయకుడిని కోల్పోయామని,వారుఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన ప్రహల్లాద కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు.మృతి చెందిన ప్రహ్లాద చిన్నారి బిడ్డలను చూసి చలించిపోయారు.సోదరుడు జ్ఞానేశ్ నుకూడా సైతం ఓదార్చారు. కాగా భారీగా తరలివచ్చిన వందలాది మంది కార్యకర్తల అభిమానులు, గ్రామ ప్రజల మధ్య ప్రహల్లాద అంత్యక్రియలు నిర్వహించారు.

## ఏరియా వైద్యశాల ప్రసూతి విభాగంలో4 శీతలీకరణ యంత్రాల ఏర్పాటు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో ఎండాకాలం దృష్ట్యా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కారణాన ప్రసూతి విభాగంలో నాలుగు శీతలీకరణ యంత్రాలను ఏర్పాటు చేశామని ప్రస్తుతం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంచుతామని ఏరియా వైద్యశాల కు వచ్చే గర్భిణీ స్త్రీలు పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల ఏ ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేశామని అవసరాన్ని బట్టి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ ఒక ప్రకటనలో తెలిపారు.

